ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 04.11.2025 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా తొమ్మిది రాష్ట్రాలు , మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో భారత ఎన్నికల సంఘం ఈరోజు నుంచి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేబడుతోంది.

2. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 'మేరా బూత్ సబ్ సే మజ్బూత్ ' అంశంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ రాష్ట్ర మహిళలతో ముచ్చటిస్తారు.

3. పాకిస్తాన్ తో పాటు చైనా , రష్యా, ఉత్తరకొరియా అణ్వాయుధ పరీక్షలు జరపబోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

4. వన్డే ప్రపంచకప్ టైటిల్ విజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టుకు బీసీసీఐ 51 కోట్ల రూపాయల నజరానా ప్రకటించింది.

**EC-SIR**

ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నేటి నుంచి తొమ్మిది రాష్ట్రాలు , మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, గోవా, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులు , లక్షద్వీప్, పుదుచ్చేరి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 51 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. నేటి నుంచి డిసెంబరు 4

వరకు ఈసీ ఓటర్ల వివరాల సేకరణ నిర్వహించనుంది. డిసెంబరు 9న ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేయనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ముగియనుంది. ఈ జాబితాలోని పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిల్లో 2026లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అస్సాంలోనూ వచ్చే ఏడాది ఎన్నికలు ఉండగా.. అక్కడ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కోసం ప్రత్యేక తేదీని ప్రకటిస్తారు. మరోవైపు, తొలి విడతలో భాగంగా బీహార్ లో 7.42 కోట్ల మంది ఓటర్ల జాబితాను ఈసీ సెప్టెంబర్ 30న ప్రచురించింది.

NSD

**PM-MERA BOOTH SABSE MAZBOOT**

బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేరా బూత్ సబ్ సే మజ్బూత్ అంశంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ బిహార్ మహిళలతో ముచ్చటిస్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను గెలిపించడంలో మహిళలు కీలక పాత్ర పోషించబోతున్నారంటూ ఆయన సామాజిక మధ్యమంలో పోస్ట్ చేశారు. ప్రచారంలో మహిళలు చురుగ్గా పాల్గొనడం బలమైన ప్రజాస్వామ్య ప్రక్రియను సూచిస్తోందన్నారు.

NSD

## REV. DAY-PM- ESTIC 2025

అత్యంత క్లిష్టమైన , అధిక ప్రభావం చూపే పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం మద్దతిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించడానికి , దేశాన్ని సాంకేతిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దటానికి ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దిల్లీలోని భారత్ మండపంలో లక్ష కోట్ల రూపాయల పరిశోధనాభివృద్ధి నిధిని ప్రారంభించిన అనంతరం మోదీ ప్రసంగించారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణలను మరింత పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గతంతో పోలిస్తే దేశంలో పరిశోధన , అభివృద్ధి వ్యయాన్ని రెట్టింపు చేశామన్నారు.

(S/B-PM MODI)

NSD

**PREZ - KAINCHI DHAM**

ఉత్తరాఖండ్ నైనిటాల్ లోని కైంచి ధామ్ లో ఉన్న నీమ్ కరోలీ బాబా ఆశ్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు సందర్శిస్తారు. అనంతరం, నైనిటాల్ లోని కుమావ్ యూనివర్శిటి 20వ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. ఉత్తరాఖండ్ లో ముర్ము మూడు రోజుల పాటు పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో నైనిటాల్ జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

NSD

## REV. JAISHANKAR BAHRAIN FM

భారత్ – బహ్రెయిన్ ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులలో స్థిరమైన వృద్ధి నమోదైందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ చెప్పారు. న్యూఢిల్లీలో 5వ ఇండియా-బహ్రెయిన్ ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆయన... రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆరోగ్య రంగాలలో ద్వైపాక్షిక పెట్టుబడులలో రెండు దేశాలు గణనీయమైన పురోగతిని సాధించాయన్నారు.

BITE

NSD

కిషన్ రెడ్డి...

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశకు సంబంధించి సవరించిన సవివర ప్రతిపాదనలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు తొలి దశలోని 69.2 కిలో మీటర్ల ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో మంత్రి ఈ విషయం తెలిపారు. ఈ ఒప్పందంపై కేంద్రానికి ఇంకా అధికారికంగా సమాచారం అందలేదని మంత్రి తెలిపారు.

– ఎం.ఎస్.ఎల్

**VP**

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో విద్యార్థులు ఐక్యంగా ఉండాలని ఉ పరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. కేరళలోని కొల్లంలో ఫాతిమా మాతా నేషనల్ కళాశాల వజ్రోత్సవ వేడుకలను ప్రారంభించి న సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులు జీవితాంతం క్రమశిక్షణ పాటించాలని, అన్ని విషయాల్లో స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు.

NSD

**TRUMP: NUCLEAR TESTING**

పాకిస్థాన్ అణ్వాయుధ పరీక్షలు నిర్వహిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్చెప్పారు. పాక్‌తో పాటు.. చైనా, రష్యా, ఉత్తరకొరియా కూడా అణ్వాయుధ పరీక్షలు జరుపుతున్నాయని సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎవరికీ చెప్పరని, భూగర్భంలో నిర్వహిస్తార ని తెలిపారు. పాకిస్థాన్ లాంటి దేశం నిర్వహిస్తున్నప్పుడు తాము కూడా అణు ఆయుధాలను పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే రక్షణ శాఖకు ట్రంప్ ఆదేశాలిచ్చారు.

బైట్ ... ట్రంప్

NSD

**BCCI - 51 CRORE PRIZE**

వన్డే ప్రపంచకప్ టైటిల్ విజేతగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టుకు బీసీసీఐ 51 కోట్ల రూపాయల భారీ నజరానా ప్రకటించింది. వరల్డ్ కప్ టైటిల్ విజయంలో కీలకంగా వ్యవహరించిన ప్లేయర్లు , సహాయక సిబ్బంది , సెలెక్షన్ కమిటీ సభ్యులకు ఈ నజరానా అందిస్తున్నట్లు బీసీసీఐ కార్య దర్శి దేవజిత్ సైకియా ప్రకటించారు. అద్భుత ప్రదర్శన తో జట్టుకు చారిత్రక విజయమందించిన అందరికీ గుర్తింపుగా నగదు ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. నవీ ముంబైలో ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో భారత మహిళల క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా జట్టుపై 52 పరుగులతో విజయం సాధించింది. మరోవైపు, ఈ విజయంపై దేశమంతా సంతోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఈ విజయం దేశంలో కోట్లాది యువతకు ప్రేరణనిస్తుందన్నారు.

బైట్ ... ప్రధానమంత్రి

NSD

**MANDAVIYA- 100 YEARS HOCKEY**

హాకీ 100 సంవత్సరాల వేడుకల సందర్భంగా ఈనెల 7వ తేదీన దేశవ్యాప్తంగా 550 కి పైగా జిల్లాల్లో 1,400 కి పైగా హాకీ టోర్నమెంట్లు నిర్వహిస్తామని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువతను ఈ క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం, క్రీడల గురించి విస్తృత అవగాహన కల్పించడం, దేశ క్రీడా సంస్కృతిని బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు.

బైట్ ... మాండవీయ

NSD

**EVE. AFGHAN - QUAKE**

అఫ్గానిస్థాన్‌లో 6.3 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం కారణంగా 20 మంది మృతి చెందారు. 5 వందల మందికి పైగా గాయపడ్డారు. ఖుల్మ్ పట్టణానికి 22 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది.

NSD

**SHUKLA MP-I 04.11.2025**

**EC-SIR**

The Election Commission of India (EC) will launch the second round of its Special Intensive Revision (SIR) exercise today, covering nine states and three Union territories with a combined electorate of around 51 crore. The large-scale revision of the electoral rolls will conclude with the publication of the final voter list on February 7, 2026. This marks the second phase of the SIR, following its implementation in Bihar, where the final electoral roll containing nearly 7.42 crore names was published on September 30. The new phase will include the Andaman and Nicobar Islands, Lakshadweep, Chhattisgarh, Goa, Gujarat, Kerala, Madhya Pradesh, Puducherry, Rajasthan, Tamil Nadu, Uttar Pradesh, and West Bengal. Among these, Tamil Nadu, Puducherry, Kerala, and West Bengal are due for assembly elections in 2026. Assam, another state headed for polls that year, will not be part of this round due to an ongoing Supreme Court-supervised verification of citizenship under the provisions of the

Citizenship Act. The SIR will begin with the enumeration stage today and continue until December 4. Draft electoral rolls will be released on December 9, followed by the final publication on February 7, 2026. This will be the ninth such revision since independence, the last one having taken place between 2002 and 2004. According to the EC, the SIR aims to ensure that no eligible citizen is left out of the rolls while removing ineligible names, including illegal migrants. The process involves verifying voters' place of birth, which officials say will help identify non-citizens, particularly in light of recent crackdowns on illegal migrants from Bangladesh and Myanmar.

**CB/NET/0355**

**SHUKLA MP-I 04.11.2025**

**PREZ - KAINCHI DHAM**

President Draupadi Murmu will visit Neem Karoli Baba's ashram, Kainchi Dham in Nainital this morning. Kainchi Dham Temple management said that due to the President's visit, devotees have been urged to come to the temple only after 12 noon today. President Murmu will also attend the 20th convocation ceremony of Kumaon University, Nainital today. She arrived in Nainital yesterday, the second day of her three-day visit to Uttarakhand. For security reasons, the district has been declared a 'drone no-fly zone'.

**Agencies/Net/CB/0510**

**SHUKLA MP-I 04.11.2025**

**PM-MERA BOOTH SABSE MAZBOOT**

Under the Mera Booth Sabse Mazboot initiative, Senior BJP leader and Prime Minister Narendra Modi will interact with women in Bihar today. In a social media post, Mr Modi expressed his enthusiasm for the upcoming discussion, noting that women are contributing with great dedication to ensure the victory of the BJP-NDA alliance in the Bihar Assembly elections. He further emphasized that their active participation in the campaign is strengthening the journey of democratic process in Bihar.

**CB/SAKLEN/0448**

**SHUKLA::ANJALI MP-I 04.11.2025**

**KISHAN REDDY**

Union Coal Mines Minister G. Kishan Reddy has asserted that the Telangana government is yet to submit the revised Detailed Project Report (DPR) for the proposed second phase of the Hyderabad Metro Rail. This follows the State's decision to take over Phase One of the 69.2 km project from the concessionaire L&T Metro Rail Hyderabad (L&TMRH). Speaking to the media in Hyderabad yesterday, Mr Reddy said the Centre has not been formally informed about the agreement. He said his inquiries with Union Minister for Housing and Urban Affairs Manohar Lal Khattar revealed that the revised DPR is yet to be submitted. The Telangana State government last month announced its decision to pay 2,100 crore rupees to L&T towards its equity investment and assume the project's debt of approximately 13 thousand crore rupees for Phase One. This move is aimed at forming a Joint Venture (JV) with the Centre to access funding from multilateral agencies such as JICA, at an interest rate of 2 per cent for the second phase. The proposed 76.4 km expansion, estimated to cost over 24 thousand crore rupees, will span five corridors across the twin cities.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0605**

**JEETENDRA NP-I 03.11.2025**

**INDIA-BAHRAIN:**

India and Bahrain today unequivocally condemned terrorism, in all its forms and manifestations and reaffirmed their strong commitment to combat terrorism, including cross-border terrorism. In a joint statement after the Fifth High Joint Commission (HJC) between India and Bahrain which was co-chaired by External Affairs Minister, Dr S Jaishankar and visiting Foreign Minister of Bahrain, Dr Abdullatif bin Rashid Alzayani, both sides noted the progress made toward establishing the Joint Working Group on Trade and Investment as also on the commencement of negotiations on a Comprehensive Economic Partnership Agreement (CEPA) between the two countries. Both sides welcomed the progress made in ongoing negotiations for a Bilateral Investment Treaty. They welcomed the positive development regarding the situation in Gaza, which has helped to ease geopolitical tensions in the Middle East, and stressed the importance of implementing the terms of President Trump's peace plan by all parties.

India and Bahrain expressed commitment to combat the threat of terrorism through enhanced bilateral and multilateral cooperation, including intelligence sharing, capacity building and cyber security. India and Bahrain

welcomed the progress made on trade, economic and commerce front. Both sides acknowledged ongoing efforts to strengthen cooperation in the fields of healthcare including in health services and medical care; medical and clinical research; pharmaceuticals and medical devices, among others. The two sides expressed optimism for enhancing future collaboration in the areas of defence and security.
ANI/0134HRS

**PARAS EP-I 03.11.2025**
**MANDAVIYA- 100 YEARS HOCKEY**

Minister of Sports and Youth Affairs Dr Mansukh Mandaviya has said that on 7th of this month, more than 1 thousand 400 hockey tournaments will be organised in more than 550 districts across the country to celebrate 100 years of hockey. Briefing media in New Delhi today, Dr Mandaviya said that this initiative aims to create widespread awareness about the game, encouraging young players to take up the sport and strengthening the nation's sporting culture. He added that this will also inspire the youth to connect with hockey's history and contribute to shaping its future. The Minister further said that the centenary celebration is a tribute to the sport which has been a symbol of national identity and excellence for India.

**SHIVANG/ 1735 HRS**

**PARAS EP-I I 03.11.2025**
**EVE. AFGHAN - QUAKE**

At least 20 people were killed and over 500 were injured after a powerful earthquake with a magnitude of 6.3 struck northern Afghanistan last night. According to the Afghanistan National Disaster Management Authority, earthquake occurred in the wee hours and shook multiple regions, including the country's northwestern, central, western, northern, north-eastern, and eastern zones. The epicenter of the quake was reported in Kholm, near the city of Mazar-i-Sharif, where most of the damage occured. Authorities said, many of the injured were treated and later discharged from the hospitals. The National Centre for Seismology of India has confirmed that earthquake had a depth of 23 kilometres. The tremor were also felt in Uzbekistan, Tajikistan, and Pakistan. The US Geological Survey has issued an orange alert, indicating that the disaster is potentially widespread. Afghanistan frequently experiences deadly earthquakes due to

its location along major fault lines.

<><><>**SAKSHI/NET/1744 HRS**

**BHUPENDRA DP-II 03.11.2025**

**TRUMP: NUCLEAR TESTING**

US President Donald Trump has said that Pakistan is among the countries that have been actively testing nuclear weapons. Speaking to a TV channel yesterday, Mr. Trump claimed that Russia, China, North Korea, and Pakistan, are conducting nuclear tests. He said that US will resume its own nuclear testing, citing recent tests by other countries. He argued that America should not be the only nation to stop testing when others are continuing with testing. He claimed that US possesses more nuclear weapons than any other country. He said that US has discussed denuclearisation efforts with Russia and China. Recently, Mr. Trump announced the immediate resumption of nuclear weapons testing after more than 30 years, calling it appropriate, citing Russia's recent trials of advanced nuclear-capable systems. Meanwhile, Russian President Vladimir Putin signed a law terminating the already defunct plutonium disposal agreement with the US, which had been aimed at limiting the production of nuclear weapons-grade material.

<><><>**RUPESH/NET/1136**